

మేల్కొల్పు..!

» ఓటును అమ్ముకుంటే.. ఇది తిన్నట్లే

» లింగోటం గ్రామ యువకుల వినూత్న ప్రచారం

7

పాటకు ప్రాణం పోసిన అందెశ్రీ

● తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి

6



పెద్దకొత్తపల్లి మండలం దేవునితిర్మలాపూర్ నామినేషన్ వేస్తున్న పుట్ట లక్ష్మీ

పల్లె పదవులకు రాజకీయ జోష్

» రెండో విడత నామినేషన్ల జోరు

» నేడు ఏకాదశి కావడంతో అధిక సంఖ్యలో దాకలయ్యే అవకాశం

7

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండవ విడత తొలిరోజు దాఖలైన నామినేషన్లు

జిల్లా	గ్రా.పం.	సర్పంచ్	వార్డు
1. మహబూబ్‌నగర్	151	136	159
2. నారాయణపేట	95	59	59
3. వనపర్తి	94	95	35
4. జోగుళాంబ గద్వాల	74	78	96
5. నాగర్‌కర్నూల్	151	103	95
మొత్తం	565	471	444

ఆ తండాలో ఎన్ని సిత్రాలో!

» ఎస్టీలు లేని గ్రామపంచాయతీకి ఎస్టీ రిజర్వేషన్..!

» సర్పంచ్‌తో పాటు, నాలుగు వార్డులకు జరగని ఎన్నికలు

» పంచాయతీ మొత్తంలో ఓటర్లు 64 మంది మాత్రమే

7



మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని శంకరాయపల్లితండా

పదిలో మెరుగైన.. ఫలితాలే లక్ష్యం

» ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతుల నిర్వహణ

» వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

» కలెక్టర్ ఆదేశాలను అమలు చేస్తున్న ఉపాధ్యాయులు



గద్వాల ప్రభుత్వ అభ్యసన పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరైన పదో తరగతి విద్యార్థులు(ఫైల్)

గద్వాల సర్కిల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధించడమే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. విద్యార్థుల ప్రతిభకు మరింత సానబెట్టి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు రెండు నెలలుగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. గతేడాది ఫలితాల్లో 91.74 శాతంతో గద్వాల జిల్లా రాష్ట్రంలో 26వ స్థానంలో నిలిచింది. ఈ విద్యా సంవత్సరం వంద శాతం సాధించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించారు. ఈ మేరకు కలెక్టర్ బీఎం సంతోష్ ఆదేశానుసారం డీఈవో విజయలక్ష్మి పర్యవేక్షణలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తర్వాత గంట పాటు పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు.

రాష్ట్రంలోనే మెరుగైన స్థానం సాధిస్తాం



కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.. చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టేలా ఉపాధ్యాయులకు సూచిస్తున్నాం. గతేడాదికంటే ఈ ఏడాది రాష్ట్రంలో ఇంకా మెరుగైన స్థానం సాధించేలా కృషి చేస్తున్నాం.

- విజయలక్ష్మి, డీఈవో, జోగుళాంబ గద్వాల

ప్రతిభకు పదును...

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టేలా సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఈ మేరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూనే విద్యార్థుల సామర్థ్యాలు తెలుసుకునేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షల్లో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారి సామర్థ్యాల మెరుగు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

జిల్లాలో 8,088 మంది విద్యార్థులు

జిల్లా వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థులు 8,088 మంది పరీక్షకు హాజరుకానున్నారు. వారిలో 1,641 మంది ప్రైవేట్ విద్యార్థులు ఉండగా.. 6,447 మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులున్నారు. అందులో ప్రభుత్వ, జడ్పీ, ఎయిడెడ్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 4,790 మంది, కేజీబీవీ విద్యార్థులు 582 మంది, గురుకుల విద్యార్థులు 1,075 మంది ఉన్నారు.



హెలిప్యాడు పరిశీలిస్తున్న వనపర్తి ఎస్పీ సునీత రెడ్డి

సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

● నేడు ఆత్మకూరు, మక్తల్ పట్టణాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

● మక్తల్‌లో ఏర్పాట్లు పరిశీలించిన పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్



నారాయణపేట/ఆత్మకూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేశారు. వనపర్తి జిల్లాలోని ఆత్మకూరు, నారాయణపేట జిల్లాలోని మక్తల్‌లో సోమవారం ముఖ్యమంత్రి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్నారు. ఆత్మకూర్ మండల కేంద్రంలో పర్యటించనున్న సందర్భంగా ఎస్పీ సునీత రెడ్డి ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. ఆత్మకూరు పట్టణంలోని జాతర మైదానం ఆవరణలో హెలిప్యాడ్ స్థలాన్ని ఆమె పరిశీలించారు. వనపర్తి జిల్లాలోని ఆత్మకూరు, అమరచింత మండల ప్రజలు జోగుళాంబ గద్వాలకు వెళ్లాలంటే జూరాల వంతెనపై నుంచి సుమారు 30 కిలోమీటర్ల దూరం ప్రయాణం

(మిగతా 6లో..)


టైగర్ రిజర్వ్‌కు ఢోకా లేదు

» డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్‌తో ప్రమాదం ఉండబోదు

» నిర్ధారించిన ఎన్‌జీఆర్ఐ బృందం

» నల్లమలలో ముగిసిన మాగ్నెటిక్ సర్వే

» త్వరలో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్న నిపుణులు



నల్లమలలో మాగ్నెటిక్ సర్వే చేస్తున్న ప్రత్యేక హెలికాప్టర్

నాగర్‌కర్నూల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : శ్రీశైలం ఎడమకాల్వ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ నిర్మాణంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేయడానికి సాంకేతిక పరమైన అడ్డంకులు క్రమంగా తొలుగుతున్నాయి. నల్గొండ జిల్లాలో దాదాపు 3 లక్షల ఎకరాలకు సాగునీరు, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు రూపొందించిన ఈ ప్రాజెక్టులో అనేక అవాంతరాలు ఏర్పడిన విషయం తెలిసిందే. తాజాగా దోమలపెంటలోని ఎస్ఎల్‌బీసీ ఇన్‌లెట్ వద్ద ఫిబ్రవరి 22న షీర్‌జోన్ కుప్పకూలిన విషయం తెలిసిందే. ఒక్క అడుగు ముందుకు వేసినా, రెస్క్యూ బృందాలకు కూడా ప్రాణా పాయం ఉందనే విషయాన్ని వివిధ విభాగాలకు చెందిన నిపుణులు హెచ్చరించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ ఆపరేషన్‌ను నిలిపివేసింది. ఈ క్రమంలో పూర్తి స్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతే ముందుకెళ్లాలని, మూడేళ్లల్లో పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం భారత ఆర్మీలో టన్నెల్ నిర్మాణ రంగంలో నిష్ణాతులైన కల్నల్ పరిషత్‌మెహరాను డిప్యూటేషన్ పై రాష్ట్రానికి తీసుకురా వడంలో సఫలీకృతమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఈ అంశాన్ని చాలెంజ్‌గా తీసుకుని వివిధ సంస్థలందించిన నివేదికల ఆధారంగా హెలిబోన్ ఎలక్ట్రోమాగ్నెటిక్ సర్వేకు కేబినెట్‌లో ఆమోదం తెలిపారు. ఆ తర్వాత 15 రోజుల పాటు జియోలాజికల్ సర్వేఆఫ్‌ఇండియా నిపుణులు, సాగునీటి శాఖకు చెందిన ముఖ్య అధికారులు సమగ్రంగా సమీక్షించి తాము రూపొందించిన తుదినివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలోనే సమర్పించనున్నారు.

అంతా సానుకూలమే..

దోమలపెంట నుంచి మన్నెవారిపల్లి వరకు దాదాపు 44 కిలో మీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తి కావాల్సి ఉండగా అందులో 9.8 కిలోమీటర్ల తవ్వకం పనులు మిగిలి ఉన్నాయి. దోమలపెంట ఇన్‌లెట్‌లో జరిగిన ప్రమాదంలో టన్నెల్ బోరింగ్ మిషన్ పూర్తిగా దెబ్బతినడం, సహాయక చర్యలకు ముందుకెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. మిగతా పనుల చేపట్టేందుకు నిర్వహించిన మాగ్నెటిక్ సర్వేలో సానుకూలమైన ఫలితాలు వచ్చినట్లు ఇంజనీరింగ్ నిపుణులు పేర్కొంటున్నారు. టన్నెల్ తవ్వకం పనులకు డీబీఎం(డ్రిల్లింగ్ బ్లాస్టింగ్ మిషన్) విధానంలో ముందుకెళ్తే టైగర్ రిజర్వ్ ఫారెస్టుకు ఎలాంటి హానీ ఉండదని నిపుణులు పేర్కొన్నట్లు విశ్వసనీయ సమాచారం. దాదాపు 15 రోజుల పాటు జరిగిన మాగ్నెటిక్ సర్వేలో 500-1000అడుగుల వరకు భూమి అంతర్భాగంలో ఉన్న పొరల పరిస్థితి, షీర్‌జోన్‌ల విషయంలో ఇతిమిద్ధమైన సమాచారాన్ని క్రోడీకరించిన నిపుణుల బృందం రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో నివేదిక త్వరలోనే అందించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. నిపుణులు అందించిన నివేదికను కేబినెట్‌లో చర్చించి, ఎస్ఎల్‌బీసీ పనుల వ్యవహారాన్ని ముందుకు తీసుకెళ్లే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.



ఫిబ్రవరి 22న దోమలపెంట ఎస్ఎల్‌బీసీ ఇన్‌లెట్‌లో జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి



మాట్లాడుతున్న గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు

ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలి

» ఒక విషయాన్ని వక్రీకరించి రాస్తే ప్రజల నమ్మకాన్ని కోల్పోతారు

» టీయూడబ్ల్యూజే సమావేశంలో కలెక్టర్, ఎస్పీ

7

నామినేషన్ల స్వీకరణ పకడ్బందీగా నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఆత్మకూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నామినేషన్ల స్వీకరణను పకడ్బందీగా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల జూరాల గ్రామాలలో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు, అమరచింత కొత్తకోట మదనాపూర్, వనపర్తి మండలాల్లో రెండో దశ గ్రామపపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న కారణంగా 30వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుందని తెలిపారు. నామినేషన్ సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించే విధంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఓటరు జాబితాను ప్రదర్శించాలని అలాగే నామినేషన్ కేంద్రాల్లోకి ఇద్దరు లేక ముగ్గురు కంటే ఎక్కువ మందిని అనుమతించవద్దని ఆదేశించారు. ప్రతీరోజు నామినేషన్లను స్వీకరించిన అనంతరం టీ పోల్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలను ఎప్పటికప్పుడు తహసీల్దార్ పరిశీలించాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలిసు వారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చాంద్‌పాషా, మండల పరిషత్ అధికారి శ్రీపాదుతో పాటు ఎన్నికల అధికారులు రెవెన్యూసిబ్బంది మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

» పబ్బతి ఆంజనేయ స్వామికి పూజలు

» పాదయాత్రలో ఇరుముడితో వెళ్తున్న మాలధారణ స్వాములు



మద్దిమడుగు ఆలయం వద్ద హారతి ఇస్తున్న అర్చకులు

6

ఒక్క తప్పటడుగుతో.. బతుకు ఛిద్రం

సురక్షితం కాని లైంగిక సంబంధాలతో హెచ్‌ఐవీ వ్యాప్తి



పాలమూరు జనరల్ ఆస్పత్రిలోని ఏఆర్‌టీ కేంద్రానికి కౌన్సెలింగ్ కోసం వచ్చిన బాధితులు

● ఉమ్మడి జిల్లాలో 24,439 మంది బాధితులు

● మందులు వాడుతున్నది 10,358 మంది

● పదేళ్లలో 7,165 మంది మృత్యువాత

● 2,162 మంది బాధితులకు పింఛను

● నేడు ప్రపంచ ఎయిడ్స్ అవగాహన దినం

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం) నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక స్థోమత లేక కొందరు.. అవగాహన లేక మరికొందరు... లైంగిక సంబంధాల ద్వారా ఇంకొందరు.. ఇలా ఒక్కొక్కరు ఒక్కో కారణంతో ఎయిడ్స్ బారిన పడుతున్నారు. ప్రధానంగా సురక్షితం కాని లైంగిక సంబంధాలతోనే ఈ మహమ్మారి ఎక్కువగా వ్యాప్తి చెందుతోంది. గడిచిన 10 సంవత్సరాలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 24,439 మంది హెచ్‌ఐవీ బాధితులు ఉన్నారు. వారిలో సగం మంది మందులు వాడుతుండగా, వాడని వారు మరణిస్తున్నారు. హెచ్‌ఐవీపై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. బాధితులకు పింఛన్లు కూడా అందిస్తోంది. అవగాహన సదస్సుల ద్వారా చైతన్యవంతులను చేస్తున్నారు. డిసెంబరు 1న ప్రపంచ ఎయిడ్స్ అవగాహన దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..





హెచ్‌ఐవీ సోకకుండా నారాయణపేటలో అవగాహన కల్పిస్తున్న పీపీటీసీ కౌన్సెలర్(ఫైల్)

అరక్షిత లైంగిక సంబంధాలే మూల కారణం..

అరక్షిత లైంగిక సంబంధాల వల్లే హెచ్‌ఐవీ సోకుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లాల నుంచి ఇతర ప్రాంతాలకు, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వస్తుండటంతో అవగాహన లేక వ్యాధి బారిన పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు 24,439 మంది ఉండగా, వారిలో 10,358 మంది మాత్రమే మందులు వాడుతున్నారు. 14,135 మంది వాడటం లేదు.

చనిపోయే వారు కూడా ఎక్కువే..

ఉమ్మడి జిల్లాలో ఐదేళ్లలో 7,165 మంది హెచ్‌ఐవీ ఎయిడ్స్ బారిన పడి చనిపోయారు. అవగాహన లోపం, సురక్షితం కాని లైంగిక సంబంధాలు కొనసాగించడం, మందులు వాడకపోవడం వల్లనే ఈ మరణాలు సంభవిస్తున్నాయి. కొందరు సమాజానికి భయపడి వ్యాధిని నిర్ధారణ చేసుకోవడం లేదు. వ్యాధి ఉన్న కొందరు మందులు వాడకపోవడం, నిర్లక్ష్యం చేయడం వలన ప్రాణాలు కోల్పోతున్నారు. సరైన సమయంలో ఏఆర్‌టీ మందులు వాడితే ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు కూడా మనిషిలాగే జీవించవచ్చు.

24,439 మంది బాధితులు..

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో హెచ్‌ఐవీ చాపకింద నీరులా వ్యాపిస్తోంది. ఐదేళ్లలో 24,439 మంది వ్యాధి బాధితులు ఉన్నారు. ఒకప్పుడు పట్టణ ప్రాంతాల్లోనే ఉండే ఈ వ్యాధి గ్రామీణ ప్రాంతాలకు కూడా వేగంగా వ్యాపిస్తోంది. మహబూబ్‌నగర్ జిల్లాలో 8,016 మంది బాధితులు ఉన్నారు. నారాయణపేటలో 4,557 మంది, గద్వాలలో 2,720, నాగర్‌కర్నూల్‌లో 5,379, వనపర్తిలో 3,767 మంది ఉన్నారు. గర్భిణులలో కూడా ఈ వ్యాధి ఎక్కువగా వ్యాపిస్తోంది. వారి నుంచి అమాయకులైన వారి పిల్లలకు సోకుతోంది.

బాధితులకు ఆసరా

హెచ్‌ఐవీ బారిన పడి చికిత్స తీసుకుంటున్న బాధితుల సహాయార్థం ప్రభుత్వం వారికి ఆసరా పింఛన్లు ఇస్తోంది. ఇప్పటి వరకు

(మిగతా 6లో..)

భక్తిశ్రద్ధలతో ధ్వజారోహణం

వైభవంగా మల్దకల్ వేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు



ఆలయ ఆవరణలో ధ్వజారోహణ చేస్తున్న రుత్వికులు, భక్తులు

మల్దకల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్ పట్టణంలోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం 11 గంటలకు దేవాలయంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంతో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, గోపూజ నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం దేవాలయంలో సూర్యప్రభా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సూర్యప్రభావాహనంపై ఆశీనులైన లక్ష్మీవేంకటేశ్వరుడిని దేవాలయం నుంచి దశమికట్ట వరకు ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి, రుత్వికులు మధుసూదనాచార్యులు, రమేశాచార్యులు భక్తులు ఉన్నారు.

ముహూర్తబలం.. ఎట్లుంది?

తండాపేరుతో వెలసిన శంకరాయపల్లితండాలో ఎస్టీలు లేకపోవడం... మళ్లీ ఆ తండాకు రిజర్వేషన్‌లో ఎస్టీలకే కేటాయించడం గమనార్హం.

7

భూ భారతి నిర్వహణ భేష్..



తహసీల్దార్ రాజా గణేష్‌ను సత్కరిస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

- పాలమూరు అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్
- కోయిలకొండ తహసీల్దార్‌కు సన్మానం

కోయిలకొండ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : భూ భారతి అమలు తీరు అభినందనీయమని, కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ సూచించారు. ఆదివారం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న భూ భారతి దరఖాస్తులు పరిష్కరించడంతో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కల్యాణలక్ష్మి, పోలింగ్ బూత్‌ల పని తీరుపై అధికారులను ప్రశంసించి, తహసీల్దార్ రాజాగణేష్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం గార్లపాడ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. డీటీ లావణ్య పాల్గొన్నారు.

ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్స్‌గా మార్చండి



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్స్

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డికి వినతి

జడ్చర్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సమగ్రశిక్ష అభియాన్ విద్యాశాఖలో కళ, వృత్తి, వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్స్‌గా ఉన్న తమను ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్స్‌గా మార్చాలంటూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్ట్, వర్క్, పీఈటీ ఉపాధ్యాయులుగా రోస్టర్ రూల్స్ ప్రకారం విధులు నిర్వహిస్తున్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. విద్యా సంవత్సరంలో జూన్ నుంచి ఏప్రిల్ 23 వరకు వేతనాలను చెల్లిస్తూ, అదే రోజు టర్మినేట్ చేస్తున్నారని పేర్కొన్నారు. మళ్లీ జూన్ నెలలో రీ ఎంగేజ్ చేస్తున్నారని, దీంతో వేసవికాలంలో రెండు నెలల వేతనాలు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని వివరించారు. టర్మినేట్ చేసిన రోజుననే రీ ఎంగేజ్ ఆర్డర్ ఇప్పించాలని, 12 నెలల వేతనాలు ఇవ్వాలని, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్స్‌గా పేరు మార్చాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నర్మద, చామంతి, లావణ్య, వసంత, జయమ్మ, భూదేవి పాల్గొన్నారు.

పాటకు ప్రాణం పోసిన రచయిత అందెశ్రీ

- తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి

జడ్చర్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పాటకు ప్రాణం పోసిన రచయిత అందెశ్రీ అని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి అన్నారు. జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం అందెశ్రీ సంస్మరణ సభను నిర్వహించగా, అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో నుంచి మహా కవిగా మారారన్నారు. బాల్యమంతా కష్టాలతోనే సాగిందని, బావిలో పడేసి చంపాలని సవతి తల్లి ప్రయత్నించిందని, అయినా బతికి బయటపడ్డాడన్నారు. పశువుల కాపరిగా ఉన్నప్పటి నుంచి పాటలు రాసేవాడని, జయ జయ హే తెలంగాణ అనే పాట కూడా సిద్దిపేటలో పురుగు పోసుకుందన్నారు. ఆత్మగౌరవంతో పాటలు రాసాడని, పాలకుల ముందు తలవంచ లేదన్నారు. కష్టపడి సాధించాలంటే గమ్యం తెలవాలనీ, సాహిత్యం చదవాలని అనే వాడన్నారు. మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. రచయిత ఉదయమిత్ర, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నర్సింహులు, వెంకటయ్య, మల్లస్వామి, కృష్ణ పాల్గొన్నారు.



అందెశ్రీ సంస్మరణ సభలో మాట్లాడుతున్న నందిని సిధారెడ్డి



ప్రమాదానికి గురైన ట్రాక్టర్‌ను పరిశీలిస్తున్న గ్రామస్థులు

ట్రాక్టర్ బోల్తా.. యువకుడి మృతి



శ్రీకాంత్ (ఫైల్)

మిడ్జిల్, నవంబరు 30.(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకున్న హృదయ విదారక ప్రమాదంలో మిడ్జిల్ గ్రామానికి చెందిన పల్లెమోని శ్రీకాంత్(17) మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. మిడ్జిల్-కొత్తూరు గ్రామాల మధ్య ఉన్న దుందుభీ వాగు నుంచి రాత్రి వేళ ఇసుకను అక్రమంగా తరలిస్తున్న క్రమంలో మిడ్జిల్ గ్రామ శివారులోని కేఎల్ఐ కాల్వ పరిసర ప్రాంతంలో రోడ్డుపై పోసిన వరికుప్పపైకి ట్రాక్టర్ ఎక్కగా బోల్తా పడింది. దీంతో శ్రీకాంత్ పైనుంచి ఇంజన్ పెద్ద టైరు ఎక్కడంతో తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన రైతులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.



నేషనల్ కరాటే టోర్నీకి ఎంపికైన గణేశ్‌ను అభినందిస్తున్న రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి

నేషనల్ కరాటే టోర్నీకి జిల్లా విద్యార్థి

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్‌లో ఈనెల 14 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 కరాటే టోర్నీకి జిల్లా కేంద్రానికి చెందిన గణేష్ ఎంపికైయ్యాడు. రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభినందించినట్లు డ్రాగన్ షోటోకాన్ మహబూబ్‌నగర్ అర్బన్ అధ్యక్షుడు సీనియర్ కరాటే మోసీన్ ఎస్‌కే మోసీన్ ఆదివారం తెలిపారు. సీనియర్ కరాటే మాస్టర్ సలాంబిన్‌ఉమర్ పాల్గొన్నారు.

ఒక్క తప్పటడుగుతో బతుకు ఛిద్రం

(5వ పేజీ తరువాయి)

ఉమ్మడి జిల్లాలో 6,743 మంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోగా, అందులో 2,162 మందికి మాత్రమే పింఛను అందుతోంది. మిగతా 4,581 మందికి రావాల్సి ఉంది. ఈ పంచాయితీ ఎన్నికల తర్వాత వచ్చే అవకాశాలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

విస్తృతంగా అవగాహన సదస్సులు

హెచ్ఐవీ ఎయిడ్స్‌ను నియంత్రించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగానే ఉమ్మడి జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. గ్రామాల్లో ప్రతీ 3 నెలలకు ఒకసారి కళాజాత, జీపు జాతల ద్వారా కళాకారులతో నాటక ప్రదర్శనలు చేయిస్తోంది. స్వచ్ఛంద సంస్థలు, టీఎస్ సాక్స్ కౌన్సిలర్లు పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఎయిడ్స్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలా రక్షణ పొందాలి, వ్యాధిని ఎలా నియంత్రించాలనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు.

కోర్కెలు తీర్చే పడమటి అంజన్న

- 2 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మక్తల్, డిసెంబర్ 30 (ఆంధ్రజ్యోతి): కోరిన కోర్కెలు తీర్చే పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయధర్మకర్త ప్రాణేషాచారి, ఈవో కవిత తెలిపారు. 2న ఉదయం 7గంటలకు పుర వీధుల గుండా స్వామివారిని ఉత్తరాది మఠం నుంచి ఊరేగింపు, 8గంటలకు అంకురార్పణ, ధ్వజారోహణం, అలంకారోత్సవం, హనుమాన్ వ్రతం, సాయంత్రం 6గంటలకు స్వామివారికి గజవాహన సేవ, 3న బుధవారం ఉదయం 10 గంటలకు పవమాన హోమం, సాయంత్రం 6గంటలకు నెమలి వాహన సేవ, సాయంత్రం ప్రభోత్సవం, 4న గురువారం సాయంత్రం 3గంటలకు పల్లకీసేవ, 4గంటలకు స్వామివారికి రథంపై మంగళహారతి, 6గంటలకు రథోత్సవం, 5న శుక్రవారం సాయంత్రం 6గంటలకు పాల ఉట్లు కార్యక్రమం ఉంటుందన్నారు. శనివారం స్వామివారికి చక్రతీర్థస్నానం, అశ్వవాహన సేవ, ఆదివారం సాయంత్రం 6గంటలకు హంసవాహన, 8న సోమవారం సాయంత్రం ఉష్ట్ర వాహన సేవ, 9న మంగళవారం సాయంత్రం 6గంటలకు కల్పవృక్ష వాహన సేవ, సాయంత్రం టేకు రథోత్సవం(పూల రథం) ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ జాతర ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు కర్నాటక, మహారాష్ట్ర, గోవా, గుజరాత్ తదితర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు.



పడమటి ఆంజనేయస్వామి దేవాలయం



ఆంజనేయస్వామి విగ్రహం

ఏర్పాట్లు పూర్తి

పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, విద్యుత్‌సరఫరా కల్పిస్తున్నాం. అత్యవసర సమయంలో వైద్య సేవలు అందించేందుకు సిబ్బందిని నియమిస్తున్నాం.

- కవిత, కార్య నిర్వహణ అధికారి

సీఎం పర్యటనకు సర్వం సిద్ధం



మక్తల్‌లో సీఎం బహిరంగ సభకు పూర్తైన ఏర్పాట్లు

(5వ పేజీ తరువాయి...)

చేస్తున్నారు. ఆ దూరాన్ని తగ్గించేందుకు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రూ.122.90 కోట్ల వ్యయంతో జూరాల గ్రామం మీదుగా చేపట్టనున్న వంతెన నిర్మాణం, ఆత్మకూరులో 50 పడకల ఆస్పత్రి, ఇండోర్ స్టేడియం నిర్మాణం, మునిసిపాలిటీలోని అభివృద్ధి పనులకు పీజేపీ క్యాంపు కార్యాలయం వద్ద జాతర మైదానంలో శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం నారాయణపేట జిల్లా మక్తల్‌కు చేరుకొని మక్తల్ పట్టణంలో రూ.15 కోట్లతో సీసీరోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులకు భూమి పూజ చేయనున్నారు. రూ.200 కోట్లతో మక్తల్‌లో యంగ్‌ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.210 కోట్లతో మక్తల్-నారాయణపేట నాలుగులేన్ల రోడ్డు పనులను సీఎం ప్రారంభించనున్నారు. రూ.25 కోట్లతో సీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మినీస్టేడియం, మక్తల్-పేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులకు చెక్కులు పంపిణీ చేయనున్నారు. నారాయణపేట రోడ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం సాయంత్రం పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ వినీత్‌లు పరిశీలించారు. మక్తల్‌లో ముఖ్యమంత్రి భారీ కౌటౌంట్లు, ఫ్లెక్సీలు వెలిశాయి. సీఎం పర్యటన సందర్భంగా ఎస్పీ వినీత్ అధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

సీఎం పర్యటన సాగనుందిలా..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెలీకాప్టర్‌లో హైదరాబాద్ నుంచి ఆత్మకూరుకు 1.00 గంటకు చేరుకుంటారు. 1.15 నుంచి 1.40 వరకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. 1.50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి, 2.10 గంటలకు మక్తల్‌కు చేరుకుంటారు. 2.15 నుంచి 2.35 వరకు పడమటి ఆంజనేయ స్వామి కోనేరును సందర్శించారు. 2.40 నుంచి 4.00 గంటల వరకు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, బహిరంగ సభలో ప్రసంగం ఉంటాయి. 4.05 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరుతారు.

రాష్ట్ర స్థాయి ఖోఖోలో జిల్లాకు వెండి పతకం

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాలికల జట్టు వెండి పతకం సాధించింది. ఈ నెల 28 నుంచి 30 వరకు సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు మైత్రీ క్రీడా మైదానంలోలో నిర్వహించిన జూనియర్స్ ఖోఖో ఫైనల్స్ పోటీల్లో నల్గొండ జట్టుపై ఉమ్మడి జిల్లా బాలికల జట్టు విజయం సాధించి ఆదిలాబాద్‌తో తలపడి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆదివారం బహుమతుల కార్యక్రమంలో పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా షీల్డుతో పాటు జట్టు సభ్యులు వెండి పతకాలు స్వీకరించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఖోఖో బాలికల జట్టు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలవడం పట్ల జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏ విలియమ్స్‌లతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి నిరం జన్ యాదవ్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

వీపనగండ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన 9 మంది పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాణి ఆదివారం తెలిపారు. గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో శనివారం రాత్రి పోలీసులు దాడులు నిర్వహించారు. ఆట ఆడుతున్న 9 మందిని పట్టుకున్నారు. రూ.8,850 సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక అధికారి రాజ్యలక్ష్మి

తాడూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల నిబంధనల ప్రకారం రాజ్యాంగపరమైన ప్రతీ ఎన్నిక పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక అధికారి రాజ్యలక్ష్మి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో నామినేషన్లను పరిశీలిస్తున్న విధానాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు జరుగుతున్న ఎన్నికల నామినేషన్ల పరిశీలన పారదర్శకంగా నిర్వహించి తదుపరి కార్యక్రమాలన్నింటినీ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా స్క్రూటినీ, గుర్తింపుల కేటాయింపు, ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డీవైవో నోడల్ ఆఫీసర్ సీతారాం, ఎంపీడీవో ఆంజనేయులు, టీవోటీ శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్, ఆయా క్లస్టర్ల రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



తాడూరులో నామినేషన్ల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక అధికారి రాజ్యలక్ష్మి

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- పబ్బతి ఆంజనేయ స్వామికి పూజలు
- పాదయాత్రలో ఇరుముడితో వెళ్తున్న మాలధారణ స్వాములు



పూజ సామాగ్రిని తెస్తున్న ఆలయ అర్చకులు, ఈవో

పదర, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మార్గశిర శుద్ధ దశమి పురస్కరించుకుని ఆదివారం ఉదయం మండలంలోని మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ఈఓ రంగాచారి ఆధ్వర్యంలో అర్చకులతో పాటు తిరుమల తిరుపతి నుంచి వచ్చిన రుత్విక్కులచే విఘ్నేశ్వపూజ, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, ధ్వజారోహణం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి సమయంలో భక్తుల సమక్షంలో ఉత్సవ విగ్రహంతో ఉష్ణవాహన సేవ చేశారు.

- 41 రోజులు దీక్ష పూనుకున్న మాలాధారణ స్వాములు ఇరుముడితో మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి సన్నిధికి కొంత మంది పాదయాత్రలో, మరి కొంత మంది వివిధ వాహనాలలో చేరుతున్నారు. భక్తులతో పాటు, భక్తులు కూడా బ్రహ్మోత్సవాలకు తరలుతున్నారు.

నేటి కార్యక్రమాలు

ఉదయం విషేశ్వర, గవ్యాంతర పూజలు, మూల మంత్ర, మన్యుసూక్త, రుద్ర హోమములు, నిత్యోపాసన, బలిహరణ, మహానివేదన నీరాజనం, మంత్ర పుష్పము, ప్రసాద వితరణ తరువాత రాత్రికి అశ్వవాహన సేవ నిర్వహిస్తామని ఈఓ తెలిపారు.

మైసమ్మ దేవతకు పూజలు

పెద్దకొత్తపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని నాయినోనిపల్లి గ్రామ శివారులో భక్తుల కొంగు బంగారంగా వెలిసిన మైసమ్మ దేవతకు భక్తులు పూజలు నిర్వహించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాల నుంచే, కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయానికి రూ. 97,095 ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ఈవో రామేశ్వరశర్మ తెలిపారు.



మైసమ్మ దేవతకు నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు

బెంగళూరు పోలీసుల ఆధీనంలో పెబ్బేరు బాలుడు

పెబ్బేరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : పెబ్బేరు మునిసిపాలిటీకి చెందిన 8 ఏళ్ల బాలుడు తప్పిపోయిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోయ సవరయ్య, శిరీష దంపతుల కుమారుడు రాకేష్ జీవనోపాధికి బెంగుళూరు వెళ్లారు. బాలుడు తప్పిపోయి పోలీసులు ఆధీనంలో ఉన్నట్లు తెలిపారు. తప్పిపోయిన బాలుడు వివరాలను బెంగుళూరు పోలీసులకు చెప్పడంతో స్థానిక పోలీసులకు సమాచారం చేరవేశారు. బాలుడి వివరాలు సంబంధిత తల్లిదండ్రులకు తెలపాలని పోలీసులు తెలియజేశారు.



పోలీసుల అదుపులో ఉన్న బాలుడు రాకేష్

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు
ఎంజేపీ బాలికలు ఎంపిక



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో ప్రిన్సిపాల్ నాగమణి

కల్వకుర్తి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కల్వకుర్తి పట్టణంలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థినులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నాగమణి తెలిపారు. ఆదివారం పాఠశాల ఆవరణలో ఎంపికైన విద్యార్థులను ఆమె సత్కరించారు. నల్గొండ జిల్లా హాలియా 51వ జూనియర్ తెలంగాణ స్టేట్‌లెవల్ కబడ్డీ చాంపియన్‌షిప్ మంగళ, బుధవారాల్లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఎంజేపీ బాలికలు స్రవంతి, వర్షిత, చంద్రిక, సింధులు పాల్గొంటారని ప్రిన్సిపాల్ నాగమణి పేర్కొన్నారు. ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనబోతున్న విద్యార్థినులను ప్రిన్సిపాల్ నాగమణి, పీడీ సింధూజ అనుభవించారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి



కొండారెడ్డిపల్లిలో నాయకులతో కలిసి మాట్లాడుతున్న ఎంపీ డాక్టర్ మల్లు రవి

వంగూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ప్రస్థుతం జరుగుతున్న సర్పంచు ఎన్నికలతో పాటు జరగబోయో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ప్రజలను కోరారు. మండలంలోని సీఎం రేవంత్‌రెడ్డి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలో సర్పంచు, వార్డు సభ్యులను గ్రామస్థులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మల్లెపాకుల వెంకటయ్యను, వార్డుసభ్యులను ఎంపీ మల్లు రవి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. కొండారెడ్డిపల్లి సర్పంచు, వార్డులు ఏకగ్రీవం కావడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలకు ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు కేవీఎన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల లక్షారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవునిపల్లి సర్పంచ్ స్థానం ఏకగ్రీవం



ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచ్‌ను సన్మానిస్తున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

గోపాల్‌పేట, నవంబర్ 30 (ఆంధ్రజ్యోతి): వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలంలోని లక్ష్మీదేవునిపల్లి గ్రామ పంచాయితీ ఏకగ్రీవమైంది. రెండు రోజులుగా చర్చలు జరిపి లక్ష్మీదేవనిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మద్దతు ఇస్తున్న బంగారయ్యను గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా గ్రామస్థులు తీర్మానంతో ఎన్నుకున్నారు. ఆదివారం ఉదయం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని వారు కలిశారు. ఏకగ్రీవ సర్పంచ్‌ను, వార్డుమెంబర్‌లను సన్మానించారు.

ఊట్కూర్‌లో రెండు పంచాయతీలు...

ఊట్కూర్, (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలోని రెండు గ్రామ పంచాయతీలను గ్రామస్థులంతా కలిసి సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం నిడుగుర్తి గ్రామం సర్పంచ్‌గా తెలుగు రాములు, యర్గట్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా బాలమెళ్ళ జయ్యమ్మ, ఉపసర్పంచ్‌గా ఎండీ సాదిక్‌లను ఎన్నుకున్నారు. నిడుగుర్తి గ్రామంలో 10 వార్డులకు గాను 2287 మంది ఓటర్లు ఉండగా అందులో 1128 మంది పురుషులు, 1159 మంది స్త్రీలు ఉన్నారు. నిడుగుర్తి గ్రామంలో ప్రస్తుతం బీసీ జనరల్ రిజర్వేషన్ కావడంతో ఆలయ నిర్మాణానికి 15 లక్షలు ఇచ్చే అభ్యర్థికి ఏకగ్రీవం చేస్తామని చెప్పడంతో మత్స్యకార్మిక సంఘం నాయకుడు తెలుగు రాములు ముందుకు వచ్చారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే యర్గట్‌పల్లిలో బీసీ మహిళలకు రిజర్వు కావడంతో శివాలయం నిర్మాణం చేయడానికి ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తే వారిని ఏకగ్రీవం చేస్తామని చెప్పడంతో బాలమోళ్ల శ్రీనివాస్ తన భార్య జయ్యమ్మను సర్పంచ్‌గా ఎన్నుకుంటే రూ.6లక్షలు ఇస్తామని చెప్పారు. ఉపసర్పంచ్‌గా ఎండీ సాదిక్ 2 లక్షలు ఇస్తామని చెప్పడంతో గ్రామ సర్పంచ్‌గా జయ్యమ్మను, ఉపసర్పంచ్‌గా సాదిక్ పాషాలను గ్రామస్థులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆ పంచాయతీలు ఏకగ్రీవమేనా?

వనపర్తి రూరల్, (ఆంధ్రజ్యోతి): వనపర్తి మండల పరిధిలోని నాగమ్మతండా, కాశీంనగర్ జీపీలు ఆదివారం ఏకగ్రీవం కాగా కొన్ని కారణాలతో అభ్యంతరాలు తెలపడంతో వాయిదా వేసినట్లు తెలుస్తున్నది.

రాంపూర్ సర్పంచ్ ఏకగ్రీవానికి తీర్మానం

కోయిలకొండ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కోయిలకొండ మండలంలోని రాంపూర్ గ్రామ సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేస్తూ ఆదివారం గ్రామస్థులు తీర్మానం చేశారు. గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామానికి చెందిన గోవర్ధన్‌రెడ్డి గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎంపిక చేసేందుకు గ్రామస్థులు తీర్మానం చేశారు. సర్పంచ్ కోసం గోవర్ధన్‌రెడ్డి తప్ప ఎవ్వరు కూడా నామినేషన్ వేయరాదని సూచించారు. కాగా సర్పంచ్‌గా గోవర్ధన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎంపిక చేసేందుకు గ్రామానికి రూ.15 లక్షలు అందించాలని గ్రామస్థులు తీర్మానం చేసి సంతకాలు తీసుకున్నట్లు సమాచారం.

క్రైం కార్నర్

పోలీసులకు ఫిర్యాదు

వడ్డేపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీ కేంద్రమైన శాంతినగర్ మెయిన్ రోడ్డులో ఉన్న భాస్కర్ మొబైల్స్, శివ మొబైల్స్ దుకాణాల్లో గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి దొంగతనానికి యత్నించారు. దొంగలు ఇనుప రాడ్‌తో దుకాణాల షెట్టర్లను పగుల గొట్టేందుకు సుమారు గంట పాటు ప్రయత్నించగా, తాళాలు రాకపోవడంతో అక్కడి నుంచి వెనుతిరిగారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి మొత్తం సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. బాధితులు ఆదివారం దొంగతనానికి సంబంధించి శాంతినగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రైలులో నుంచి పడి యువకుడి మృతి

జడ్చర్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జడ్చర్ల రైల్వే స్టేషన్ సమీపంలో ఆలూరు గేటు సమీపంలో ఆదివారం ఉదయం రైలులో నుంచి పడి గుర్తుతెలియని యువకుడు (25) మృతిచెందాడని మహబూబ్‌నగర్ రైల్వే ఎస్ఐ రాజు తెలిపారు. రన్నింగ్ రైలులో నుంచి పడి మృతి చెందినట్లుగా ఉందని, షర్ట్‌పై మార్స్ టైలర్ అని రాసి ఉందని, అలాగే కుడి చేతిపై ఓం అని పచ్చబొట్టు ఉందని వివరించారు. మెడపై త్రిశూలం పచ్చబొట్టు ఉందని తెలిపారు. మృతదేహాన్ని జిల్లా జనరల్ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



గంజాయి విక్రయిస్తున్న వ్యక్తితో ఆత్మకూరు ఎక్సైజ్ పోలీసులు

ఆత్మకూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి మహబూబ్‌నగర్ జిల్లా జైలుకు ఆదివారం తరలించినట్లు ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ యమునాధరావు, ఎస్ఐ కృష్ణకాంత్‌లు తెలిపారు. వారు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మకూరు పట్టణ కేంద్రంలో గత కొంతకాలంగా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు నార్కోటిక్ అధికారుల ఆదేశాల మేరకు నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో తిప్పడంపల్లి గ్రామానికి చెందిన కృష్ణమోహన్ అనే బైక్ మెకానిక్ గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం దాడులు నిర్వహించి అతని వద్ద 86 గ్రాముల గంజాయిని పట్టుకొని విచారించినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన యువకులను స్టేషన్‌కు పిలిపించుకొని కౌన్సెలింగ్ ఇచ్చి గంజాయి అమ్మిన కొనిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆత్మకూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది భాష, హరేశ్వర్‌రెడ్డి, ప్రవీణ్, లక్ష్మిలు పాల్గొన్నారు.

మండలంలో వరుస దొంగతనాలు

- 10 రోజుల వ్యవధిలో నాలుగు ఇళ్లలో చోరీలు

ఉప్పునుంతల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాత్రి పగలు లేకుండా పది రోజుల వ్యవధిలో ఇంటి తాళాలు పగలకొట్టి వరస దొంగతనాలకు పాల్పడుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. శుక్రవారం రాత్రి ఉప్పునుంతల మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో చోరీ జరిగింది. గ్రామస్థులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కొరటికల్ గ్రామానికి చెందిన ఇందూర్తి సతీష్‌రెడ్డి వృత్తారీత్యా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. ఇంటికి తాళం వేసి ఉండటంతో అది గమనించిన దొంగలు శుక్రవారం రాత్రి ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగల కొట్టి రూ.5 వేల నగదుతో పాటు వెండి వస్తువులు దొంగించారు. అది మరవక ముందే శనివారం సతీష్‌రెడ్డి ఇంటి పక్కనే ఉండే సుధాకర్‌రెడ్డి దంపతులు ఇంటికి తాళం వేసి హైదరాబాద్ ఉండే కుమారుడు వద్దకు వెళ్లారు. శనివారం రాత్రి ఇంటి తాళం, బీరువా తాళం పగలకొట్టి రూ.11 వేలతో పాటు 15 తులాల వెండి గొలుసులు దొంగిలించారు. నవంబరు 21న మర్రిపల్లి గ్రామంలో పసుపుల బచ్చలయ్య , రెడ్డమోని మల్లేష్ రెండు ఇళ్లలో పట్టపగలు రూ.12 వేల నగదు 25 తులాల వెండి, 5 గ్రాముల బంగారం దొంగిలించిన సంఘటనలపై కేసు నమోదు చేశారు. కోరటికల్ గ్రామంలో జరిగిన సంఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. వరుస దొంగతనాలతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నట్లు పలువురు వాపోతున్నారు.

ఆ తండాలో ఎన్ని సిత్రాలో!

- ఎస్టీలు లేని గ్రామపంచాయతీకి ఎస్టీ రిజర్వేషన్..!
- సర్పంచ్‌తో పాటు, నాలుగు వార్డులకు జరగని ఎన్నికలు
- ఆ పంచాయతీలో అంతా బీసీలే!
- పంచాయతీ మొత్తంలో ఓటర్లు 64 మంది మాత్రమే

శంకరాయపల్లితండాలో ఎస్టీలు లేకపోవడం... మళ్లీ ఆ తండాకు రిజర్వేషన్‌లో ఎస్టీలకే కేటాయించడం గమనార్హం. సాంకేతికంగా మ్యాపింగ్‌ను కరెక్ట్‌గా చేయకపోవడంతో ఆ గ్రామపంచాయతీలో కేవలం నాలుగు వార్డులకు మాత్రమే ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే ప్రస్తుతం ఆ గ్రామపంచాయతీలో 65 మంది ఓటర్లు మాత్రమే ఉండగా, ఇటీవల ఒకరు మృతి చెందారు. దీంతో 64 మంది ఓటర్లున్నారు. వీరంతా బీసీలే ఉన్నారు.



మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని శంకరాయపల్లితండా గ్రామపంచాయతీ

జడ్చర్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : జడ్చర్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శంకరాయపల్లితండా, శంకరాయపల్లి గ్రామాలను కలుపుతూ శంకరాయపల్లితండా ప్రత్యేక గ్రామపంచాయతీగా చేశారు. జడ్చర్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని జడ్చర్ల, కావేరమ్మపేటలతో పాటు శంకరాయపల్లితండా.. జడ్చర్ల మునిసిపాలిటీలో విలీనం అయ్యాయి. ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడిన సందర్భంలో శంకరాయపల్లితండా, శంకరాయపల్లి గ్రామాలను కలుపుతూ మ్యాపింగ్ చేయాల్సి ఉండగా, సాంకేతికంగా మ్యాపింగ్‌ను కరెక్ట్‌గా చేయకపోవడంతో సమస్య ఉత్పన్నమయ్యింది. ప్రత్యేకంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలో కేవలం శంకరాయపల్లి గ్రామం మాత్రమే మిగిలింది. శంకరాయపల్లి తండా మాత్రం మునిసిపాలిటీలోని 9వ వార్డులో విలీనం అయ్యింది. జడ్చర్ల మునిసిపాలిటీకి 2021లో ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలలో శంకరాయపల్లితండాలోని ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అప్పటి నుంచి నేటి వరకు శంకరాయపల్లి తండాను మునిసిపాలిటీ నుంచి తొలగించి గ్రామపంచా యతీలో కలపాలంటూ తండావాసులు అధికారులు, ప్రజాప్రతినిధులకు పలు పర్యాయాలు విజ్ఞప్తులు చేశారు.

ఉపసర్పంచ్‌తో పాలన?

ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడిన శంకరాయపల్లితండాలో కేవలం నాలుగు వార్డులలో ఎన్నికలు జరుగనున్నాయి. గెలిచిన నలుగురు వార్డుసభ్యులలో ఒకరిని ఉపసర్పంచ్‌గా ఎన్నుకుని పాలనసాగించనున్నట్లుగా తెలిసింది.

ఎన్నికలు జరిగే అవకాశం లేదు



జడ్చర్ల మండలంలోని శంకరాయపల్లితండా గ్రామపంచాయతీలో కేటాయించబడిన రిజర్వేషన్ల ప్రకారం సర్పంచ్‌తో పాటు నాలుగు వార్డులకు ఎన్నికలు జరిగే అవకాశం లేదు. శంకరాయపల్లితండాలో సర్పంచ్ ఎస్టీ మహిళ, నాలుగు వార్డులలో రెండు ఎస్టీ జనరల్, మరో రెండు ఎస్టీ మహిళలకు, రెండు జనరల్, మరో రెండు జనరల్ మహిళలకు కేటాయించబడింది. గ్రామపంచాయతీలో ఎస్టీ ఓటర్లు లేని కారణంగా సర్పంచ్‌తో పాటు నాలుగు వార్డులకు ఎన్నికలు జరిగే అవకాశం లేదు. మిగిలిన నాలుగు వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నాం. ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించే అంశంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహించనున్నాం.

- విజయ్‌కుమార్, ఎంపీడీవో, జడ్చర్ల

మేల్కొల్పు..!

- ఓటును అమ్ముకుంటే.. ఇది తిన్నట్లే!
- లింగోటం గ్రామ యువకుల విన్నూత ప్రచారం

అచ్చంపేటటౌన్ , నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): సర్పంచ్ ఎన్నికల సందడి గ్రామాల్లో మొదలైంది. అచ్చంపేట నియోజకవర్గంలో 3వ విడతలో ఎన్నికలు ఉండగా గ్రామాల్లో ఇప్పటికే నాయకులు ఎవరికి వారు ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని లింగోటం గ్రామంలో యువకులు ఆ సక్తికరంగా పోస్టర్లతో ప్రచారం చేస్తూ ఓటర్లకు అవాక్కయ్యే విధంగా ప్రచారం చేస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని కోరుతూ వినూత్నంగా రూపొందించిన పోస్టర్లను గ్రామంలో గోడల పై అంటించారు. ఓటును అమ్ముకుంటే కుక్క మలాన్ని తిన్నట్లేననే అర్థం వచ్చేలా ఆ పోస్టర్ ఉన్నది. అలాగే పోస్టర్‌పై ఓటరు మేలుకో.. నీ భవిష్యత్తును మార్చుకో అని రాసుకొచ్చారు. మద్యం, బహుమతులు ఇలా అభ్యర్థులు ఎన్నో మార్గాల్లో ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉన్న క్రమంలో గ్రామ యువకుల ప్రత్యేక పోస్టర్లతో ప్రజలకు చైతన్యం కలిగించేందుకు చేసిన ఈ ప్రయత్నంపై చర్చ జరుగుతున్నది.



గ్రామంలోని గోడలపై కుక్క పోస్టరు

పల్లె పదవులకు రాజకీయ జోష్

- ఉమ్మడి జిల్లాలో రెండో విడతలో 565 గ్రామ పంచాయతీలు
- సర్పంచ్ స్థానాలకు 471, వార్డు స్థానాలకు 444 నామినేషన్లు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం రెండవ విడత నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. మరో రెండు రోజుల దాకా ఈ కార్యక్రమం కొనసాగనున్నది. మొదటి రోజు మొత్తం 565 గ్రామ పంచాయతీలకు గాను సర్పంచ్ స్థానాలకు 471, వార్డు స్థానాలకు 444 నామినేషన్లు దాఖలయ్యాయి.

మహబూబ్‌నగర్/ గద్వాల/ నాగర్‌కర్నూల్ టౌన్/ నారాయణపేట/ వనపర్తి, నవంబరు 30 (ఆంధజ్యోతి): పల్లెపదవులు దక్కించుకునేందుకు ఆశావహులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. అన్ని వర్గాలలో రాజకీయ చైతన్యం కనిపిస్తోంది. మహిళలకు రిజర్వ్అయిన చోట, ఎస్సీ ఎస్టీలకు రిజర్వ్ అయిన చోట కూడా పెద్దఎత్తున పోటీకి ఆసక్తి చూపుతుండటంతో పల్లెల్లో రాజకీయ సందడి నెలకొంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొదటి విడత ఎన్నికలు జరిగే గ్రామాల్లో నామినేషన్‌ల ప్రక్రియ పూర్తవగా, ఆదివారం నుంచి రెండో విడత ఎన్నికలు జరగనున్న మండలాలలో నామినేషన్‌లు ప్రారంభం అయ్యాయి.

ఈ విడతలో మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆరు మండలాల్లో 151 సర్పంచ్, 1334 వార్డు సభ్యులకు ఎన్నికలు జరుగుతున్నాయి. తొలిరోజే పెద్దఎత్తున నామినేషన్‌లు దాఖలయ్యాయి. ఆరు మండలాల్లో సర్పంచ్ స్థానాలకు 136, వార్డు సభ్యులకు 159 నామినేషన్‌లు దాఖలయ్యాయి. సోమవారం ఏకాదశి కావడంతో పెద్దఎత్తున నామినేషన్‌లు వచ్చే అవకాశం ఉంది.

పోటీలో ఉండే అభ్యర్థులు ఇప్పటికే తమ పేరిట బలాబలాలు, మంచిరోజు చూసుకుని నామినేషన్‌లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. పలు గ్రామాలలో ఏకగ్రీవాల కోసం చర్చలు సాగుతున్నాయి. చాలా గ్రామాల్లో ఇప్పటికే విందులు మొదలయ్యాయి. ఓటర్లను ఆకర్షించేందుకు కులపెద్దల మద్దతు కూడగట్టేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు.

● జోగుళాంబ గద్వాల జిల్లాలో రెండవ విడత నామినేషన్ల పర్వం ఆదివారం ప్రారంభమైంది. మల్దకల్, అయిజ, వడ్డేపల్లి, రాజోలి మండలాలోని 74గ్రామ పంచాయతీలకు 716 వార్డు సభ్యులకు నామినేషన్లను స్వీకరించారు. ఇందులో మల్దకల్‌లో గ్రామ సర్పంచుకు 22, వార్డు సభ్యులకు 5 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అదేవిధంగా అయిజలో గ్రామ సర్పంచులకు 41, వార్డు సభ్యులకు 59, వడ్డేపల్లి మండలంలో గ్రామ సర్పంచులకు 6, వార్డు సభ్యులకు 15, రాజోలి మండలంలో గ్రామ సర్పంచులకు 9, వార్డు సభ్యులకు 17 నా మినేషన్లు దాఖలు అయ్యాయి. మొత్తం గ్రామ సర్పంచులకు 78, వార్డు సభ్యులకు 96 నామినేషన్లు దాఖలు అయినట్లు అధి కారులు తెలిపారు.

● నాగర్‌కర్నూల్ జిల్లాలో రెండో విడత నామినేషన్ల దాఖలు ఆదివారం నుంచి ప్రారంభమైంది. రెండో విడతలో జిల్లాలోని బిజినేపల్లి, కోడేరు, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, తిమ్మాజిపేట మండలాల పరధిలోని మొత్తం 151 గ్రామపంచాయతీలు, 1412 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. వీటిలో మొదటి రోజు సర్పంచుకు 103 నామినేషన్లు, వార్డులకు 95 నామినేషన్లు వచ్చాయి.



తాడూరు మండలం సిర్సవాడలో నామినేషన్ పరిశీలన కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ గురుస్వామి

● జిల్లాలో రెండో విడత జరిగే నారాయణపేట నియోజకవర్గంలో దామరగిద్ద, ధన్వాడ, నారాయణపేట, మరికల్ మండలాల్లో 95 సర్పంచ్ స్దానాలకు 59 నామినేషన్లు, 900 వార్డు స్దానాలకు 59 నామినేషన్లు ఆదివారం వచ్చాయి. 35 క్లస్టర్‌లలో అధికారులు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించారు.

● వనపర్తి జిల్లాలోని ఐదు మండలాల్లో నామినేషన్ల ప్రక్రియ షురూ అయింది. ఆదివారం రెండవ విడత అమరచింత, ఆత్మకూరు, మదనాపూర్, కొత్తకోట, వనపర్తి మండలాల్లో సర్పంచ్ పదవి కోసం 95 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మరో 35 నామినేషన్లు వార్డు మెంబర్ స్థానాల కోసం దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు.


ఒక వ్యక్తిపై నాలుగు ఓట్లు!

ఉప్పునుంతల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఒక వ్యక్తిపై నాలుగు ఓట్లు పైగా ఓటర్ లిస్టులో ఉన్నాయంటూ పోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల పరిధిలోని గువ్వలోనిపల్లి గ్రామంలోని ఒకటో వార్డులో దుగ్గి మధు పేరుతో ఒకే వ్యక్తికి క్రమ సంఖ్య 56 నుంచి 59 వరకు నాలుగు ఓట్లు ఓటరు లిస్టులో ఉన్నాయి. ఈ విషయంపై ఎంపీవో వెంకటేష్‌ను వివరణ కోరగా, ఓటర్ లిస్టును గ్రామాల వారిగా పబ్లిష్ చేసినప్పుడు గ్రామాల నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు. గువ్వలోనిపల్లి గ్రామంలో మధు పేరుతో నాలుగు ఓట్లు ఉన్నది నిజమే అయినా ఒకే వ్యక్తిపై నాలుగు ఓట్లు ఉన్న వ్యక్తి ఒక ఓటు వేసేటట్టు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలి

- ఒక విషయాన్ని వక్రీకరించి రాస్తే ప్రజల నమ్మకాన్ని కోల్పోతారు
- టీయూడబ్ల్యూజే సమావేశ కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీ

గద్వాల న్యూటౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా విశ్వసనీయ వార్తలతో ప్రజల ఆదరాభిమానాలను చూరగొనాలని కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. ఆదివారం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వజ్ర బ్యాంకిట్ హాలులో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టీయూడబ్ల్యూజే)జిల్లా నాలుగవ మహాసభలకు ఎస్పీ శ్రీనివాసరావుతో పాటు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తాను యూపీఎస్సీ పరీక్షలకు సాధన చేసేటప్పుడు ప్రతిరోజు ఉదయాన్నే పత్రికలు చదవడం వలన తన వ్యక్తిత్వాన్ని, ఆలోచన విధానాన్ని మెరుగు పరచడానికి దోహద పడిందన్నారు. టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వివిధ సందర్భాల్లో సెమినార్లు, శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు చెప్పారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఎస్పీ మాట్లాడుతూ... జర్నలిస్టులపై దాడులు జరుగకుండా తగిన చర్యలు తీసుకునే బాధ్యత తమపై ఉందని, వారి హక్కులను కాపాడేందుకు ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ మాట్లాడారు. టీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్‌నారాయణ, రాష్ట్ర కార్యదర్శి మధుగౌడు, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు శ్యాం, ఐజేయూ నాయకులు బాలస్వామి, కన్నయ్య, ప్రశాంత్, జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఇతర కార్యవర్గ సభ్యులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బీఎం సంతోష్



సర్పంచ్‌కు గౌరవ వేతనం రూ.6,500



గ్రామ పంచాయతీల్లో ఎన్నికయ్యే సర్పంచ్ ఆ గ్రామానికి ప్రథమ పౌరుడిగా గౌరవం ఉండి ప్రభుత్వ అధికారి కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానిస్తారు. గౌరవ వేతనం రూ.6,500 ప్రభుత్వం చెల్లిస్తుంది. సర్పంచ్ పదవిలో ఉన్న వారికి కొన్ని అధికారాలతో పాటు బాధ్యతలు ఉంటాయి. సర్పంచ్ నెలకోసారి గ్రామ పంచాయతీ పాలకవర్గం సమావేశం, రెండు నెలలకోసారి గ్రామసభ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. గ్రామ పంచాయతీ ఆదాయ, వ్యయాల ఖాతాలను ఏటా ఆడిటింగ్ చేయించాలి. గ్రామాభివృద్ధికి నిధులు సక్రమంగా వినియోగించుకునేలా చూడాలి. గ్రామాల్లో పారిశుధ్య సేవలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

- నారాయణపేట, ఆంధ్రజ్యోతి

ముహూర్తబలం.. ఎట్లుంది?

- శుభగడియల్లో నామినేషన్లు వేసేందుకు అభ్యర్థుల ఆరాటం
- పంచాయతీ పోరు కోసం పురోహితుల దగ్గర ఆరా తీస్తూ..



నారాయణపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల మహా సంగ్రామంలో రెండో విడత నామినేషన్ల పర్వం ఆదివారం నుంచి ప్రారంభమైంది. దాంతో పంచాయతీలలో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్లు ఏయే శుభగడియల్లో వేయాలని ఆరా తీస్తూ పురోహితులను ఆశ్రయిస్తున్నారు.

శుభ గడియల విషయానికి వస్తే రెండో విడత నామినేషన్లు

డిసెంబరు 1న సోమవారం గీతాజయంతి పర్వదినం ఉన్నా ఆ రోజు వృతిపాతవర్జ్యము ఉండటం వలన అంత అనుకూలమైన ముహూర్తంగా లేదు. అయినా కొంత మేర అనుకూలంగా ఉన్నట్లు పంచాంగాలు సూచిస్తున్నాయి. 2వ తేదీన ద్వాదశి శుభ తిథి ఉన్న మంగళవారం కొందరు శుభ వరంగా పరిగణించరు. కాబట్టి మధ్యస్థంగా భావిస్తారు. తొలి విడతలో మూడు రోజుల్లో అత్యధికులు ఆదివారం రోజు నామినేషన్లు వేసేందుకు మొగ్గుచూపారు.

మూడో విడత నామినేషన్లు

మూడో విడత నామినేషన్లు డిసెంబరు 3 నుంచి 5వ తేదీ వరకు ఉండటంతో 3న త్రయోదశి తిథి ఉండటం, బుధవారం కావడం శుభకరంగా ఉంది. 4న దత్తాత్రేయ జయంతి పర్వదినం ఉన్న చతుర్థశి యుక్తపౌర్ణమి ఉండటం చేత క్షయతిథి కావటం చేత అంతగా యోగ్యమైన ముహూర్తంగా పరిగణించరు. 5న లక్ష్మీవారమైన శుక్రవారం పాడ్యమి తిథి కావడం చేత శుభ ముహూర్తంగా పరిగణించబడుతుంది.

రాశి, నక్షత్రాల ఆధారంగా...



నామినేషన్లు వేసేందుకు శుభగడియలు ఆయా అభ్యర్థుల రాశి, నక్షత్రాల ఆధారంగా నిర్ణయించబడుతాయి. అభ్యర్థులందరికీ ఒకే రకమైన ముహూర్తాలు ఉండవు. వారి నక్షత్రాలను అనుసరించి ముహూర్తాల ను అనుసరించి నిర్ణయం చేసుకొని శుభగడియల్లో వేయాలి. ముహూర్త బలం ఒకవైపు దైవబలం. ఇంకో వైపు జాతక బలంతో పాలు దైవబలం తోడైన వారికి విజయలక్ష్మి వరిస్తున్నది.

- విభావసు పురోహిత్, కృష్ణయజుర్వేద పండితులు, నారాయణపేట

గతంలో ఏకగ్రీవం.. ఈసారీ!

- లక్కర్‌దొడ్డిలో వేడెక్కిన రాజకీయం!



లక్కర్‌దొడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయం

నర్వ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్తగా గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయగా, నర్వ మండలంలోని లక్కర్‌దొడ్డి జీపీగా ఏర్పడింది. గ్రామ పంచాయతీగా గుర్తింపు పొందిన ఈ గ్రామంలో ఏర్పాటైన తరువాత జరిగిన తొలి ఎన్నికల్లో గ్రామస్థులు ఏకగ్రీవాన్ని ఖరారు చేసి, గ్రామ నాయకత్వాన్ని సమ్మిళితంగా ఎన్నుకున్నారు. ఈసారి గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లా నర్వ మండలం లక్కర్‌దొడ్డి గ్రామంలో రాజకీయ వేడి నెలకొంది. గ్రామంలో పలువురి పేర్లు వినిపిస్తున్నప్పటికీ, ఏ పక్షం బలంగా ఏ దిశగా ఉందన్న అంశంపై గ్రామస్థుల్లో తీవ్రమైన చర్చలు సాగుతున్నాయి. తాజాగా పరిణామాలను గమనిస్తే, ఈసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగే అవకాశముందా?.. పోటీ అనే దానిపై ఆసక్తికరంగా మారింది. కొందరు పోటీ చేయాలని ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. అభివృద్ధి పనులు, గ్రామస్థాయి సౌకర్యాలు, నాయకత్వంపై గ్రామస్థుల అభిప్రాయాలు ఇవన్నీ రాబోయే రోజుల్లో ఎన్నికల సమీకరణలను ప్రభావితం చేయనున్న అంశాలుగా కనిపిస్తున్నాయి. గ్రామ రాజకీయాల్లో మార్పు వస్తుందా? లేక గతంలా మరోసారి ఏకగ్రీవ సాంప్రదాయం కొనసాగుతుందా? అన్నది ఇప్పుడు గ్రామం మొత్తం ఎదురుచూస్తున్న ప్రశ్నగా నిలిచింది.

పశువైద్య కేంద్రం.. కూలేందుకు సిద్ధం



పెచ్చులూడిన పశువైద్య కేంద్రం



ఆరుబయటే విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

● ఆరు బయటే విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

● అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని తీరు

ఇటిక్యాల, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో పదేళ్ల క్రితం నిర్మించిన ప్రభుత్వ పశువైద్యశాల భవనం నాణ్యతాలోపంతో కూలేందుకు సిద్ధంగా మారింది. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందికి పరిస్థితి దినదినగండంగా మారింది. తప్పనిసరి పరిస్థితుల్లో ఆరుబయట విధులు నిర్వహిస్తున్నారు. ఇటిక్యాల మండల కేంద్రంలో పదేళ్ల క్రితం పశువైద్య కేంద్రాన్ని లక్షల రూపాయల వ్యయంతో నిర్మించారు. నాణ్యత లోపంతో నిర్మించడంతో గతేడాది పైకప్పు పెచ్చులూడిపో ఉన్నది. దీంతో సంబంధిత అధికారులకు పశువైద్య అధికారి భవనం దుస్థితిపై ఫిర్యాదు చేశారు. గత ఏడాది నుంచి అధిక వర్షాల కారణంగా పైకప్పు ప్రమాదకరంగా మారడంతో అందులో విధులు నిర్వహించేందుకు సిబ్బంది భయపడుతున్నారు. ఈసారి సైతం అధిక వర్షాల కారణంగా సిబ్బందిలో మరింత భయాందోళన వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలోనే పశువైద్య కేంద్రానికి వైద్యం కోసం రావడానికి సైతం పశువుల యజమానులు భయపడుతున్నారని తెలిపారు. పశువైద్య కేంద్రాన్ని గతంలో ఎస్సీ కా లనీ సమీపంలో కొనసాగించారని, ఆ ప్రదేశంలో ఖాళీ స్థలం ఉందని, అందులో నూతన భవనం నిర్మించాలని మండల ప్రజలు సంబంధిత ఉన్నతాధికారులకు విన్నవించినట్లు తెలిపారు.

అధికారులకు విన్నవించాం

పశువైద్య కేంద్రం దుస్థితి గురించి సంబంధిత ఉన్నతాధికారులకు విన్నవించాం. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, అలాగే పశువులకు అందించే మందులు తీసుకోవడానికి భవనం లోపలికి వెళ్లాలన్నా బిక్కుబిక్కుమనాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

- వినయ్, పశువైద్యాధికారి

ఐక్య పోరాటాలతోనే కార్మిక హక్కులకు రక్షణ



మహాసభలో సీఐటీయూ జెండా ఎగురవేస్తున్న అంగన్‌వాడీ అధ్యక్షురాలు ఏమేలమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వర్ రావు

● సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వర్ రావు

● ఘనంగా సీఐటీయూ జిల్లా మహాసభలు

గద్వాల టౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నిరంతరం రాజీలేని పోరాటాలు సాగించడం ద్వారానే కార్మిక హక్కులకు రక్షణ లభిస్తుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వర్ రావు అన్నారు. ఎన్ని నిర్బంధాలు తెచ్చినా ఆ దిశగా రాజీలేని పోరాటం సాగిస్తున్న యూనియన్ ఒక్క సీఐటీయూ మాత్రమేనన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో సీఐటీయూ జిల్లా మూడవ మహాసభలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఈశ్వర్‌రావు, స్వదేశీ, విదేశీ, కార్పొరేట్ శక్తులకు సంపదను ధారపోసేందుకు తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా దీర్ఘకాలిక పోరాటాలు అవసరమన్నారు. కార్మికవర్గం ఏకం కాకుండా ఆర్థిక, సామాజిక, దోపిడీ కొనసాగించేందుకే కేంద్ర తెచ్చిన నాలుగు నూతన లేబర్ కోడ్‌లు ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. సులభతర వాణిజ్యం పేరుతో ప్రపంచ పెట్టుబడిదారి విధానానికి దేశ కార్మికవర్గ హక్కులను పణంగా పెడతామంటే సీఐటీయూ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

చట్టసభల్లో కార్మికవర్గ ప్రతినిధులు లేకపోవడం పెట్టుబడిదారులకు కలిసివచ్చే అంశంగా మారిందన్నారు. దాన్ని అధిగమించేందుకు కార్మికవర్గ ప్రతినిధులను చట్టసభల్లోకి ఎన్నుకునేందుకు కార్మికులందరూ ఏకం కావాలని అన్నారు. మహాసభలను అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. మహాసభలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌నాయక్, ఆవాజ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిక్‌ఉర్ రెహమాన్, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు ఈదన్న మాట్లాడుతూ కార్మికవర్గ పోరాటాలకు తాము అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటస్వామి, వీవీ నరసింహ, నాయకులు ఉప్పేరు నరసింహ, పద్మ, గట్టన్న, అంజి, వెంకటేశ్వర్లు, అనుబంధ సంఘాల నాయకులు మహేశ్‌కుమార్, మాలిక్‌బాషా, సునీత, బీచుపల్లి, సంజీవరాజు, కేపీ నరసింహ, మద్దయ్య, రఘు, కర్రెన్న, హైమావతి, ఆనందరాజు, చందు తదితరులు ఉన్నారు.

ప్రతిభతో జాతీయ క్రీడాకారులుగా ఎదగాలి

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

● ఉత్సాహంగా ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల టౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రతిభతో పాటు నిత్యసాధన ద్వారా గద్వాల క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గెలుపు, ఓటములను క్రీడాకారులు సమానంగా స్వీకరించాలని, అదే నిజమైన స్ఫూర్తి అని అన్నారు. ఆదివారం పట్టణ సమీపం రింగ్‌రోడ్డు వద్ద ఆదివారం నిర్వహించిన బీబీఆర్ ప్రీమియర్ లీగ్ సీజన్-3 క్రికెట్ పోటీలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే, మన ప్రాంతానికి చెందిన అనేకమంది కబడ్డీ, క్రికెట్ క్రీడాకారులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని, వారి స్ఫూర్తితో భవిష్యత్‌లో ఇండియన్ క్రికెట్ టీంకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. యువకులు విద్యతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోని ప్రవేశించిండం ద్వారా బహుముఖ ప్రజ్ఞావంతులుగా నిలవాలన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా బ్యాటింగ్, బౌలింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎండీ బాబర్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, నాయకులు దివాకర్ రెడ్డి, అన్వర్, మౌలానా ఉన్నారు.

బీజేపీతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

అయిజ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): బీజేపీతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పలలో సర్పంచు అభ్యర్థి నామినేషన్ ప్రక్రియకు హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాల్లో అమలవుతున్న పలు సంక్షేమ పథకాలు, పెన్షన్‌లు, అభివృద్ధి పథకాలు అన్ని కూడా కేంద్ర ప్రభుత్వానివే అని అన్నారు. ఇంటింటికీ మరుగుదొడ్డి, రైతువేదికలు, ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు, సీసీ రోడ్లు, జాతీయ ఉపాధి హామీ పనులు కేంద్ర ప్రభుత్వం చేసిందేనన్నారు. ఇప్పుడు గ్రామాల్లో కనిపిస్తున్న అభివృద్ధి మొత్తం కూడా కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. ప్రజా సంక్షేమం, రైతు క్షేమం, దేశ భద్రత నరేంద్రమోదీ ఆధ్వర్యంలోదే అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి పట్టం కడుతారని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు భరత్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడు, లక్ష్మణాచారి, కృష్ణ, ఖుషి పాల్గొన్నారు.



ఉప్పలలో పర్యటిస్తున్న బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

తెలంగాణోద్యమంలో అందెశ్రీ పాత్ర ప్రధానమైనది

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కవి అందెశ్రీ పాత్ర ప్రధానమైనదని అయిజ అఖిలపక్ష కమిటీ సభ్యులు కొనియాడారు. ఆదివారం అయిజ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో అందెశ్రీ సంస్మరణ సభను నిర్వహించారు. పట్టణంలోని అంబా భవాని ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులతో పాటు అన్ని రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆయన రచనలు, పాటలు, కవిత్వంతో ప్రజలను చైతన్యం చేసి ఉద్యమ బాట పట్టించారని తెలిపారు.

టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులతో రాష్ట్ర నాయకులు

గద్వాలన్యూటౌన్, నవంబరు30(ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఇందులో అధ్యక్షులు పి.రవీందర్‌రెడ్డి(వెలుగు), ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ(సాక్షి), ఉపాధ్యక్షులు దౌలత్‌పాష(సాక్షి), మద్దిలేటి(ఆంధ్రజ్యోతి), ముస్తఫా(మన తెలంగాణ), సహాయ కార్యదర్శి మధు(ఆంధ్రప్రభ), సాధిక(దిశ), మహ్మద్ ఇలియాస్(సియాసత్), చుక్కా సుదర్శన్ రెడ్డి(మన తెలంగాణ) కార్యవర్గ సభ్యులుగా రవి కుమార్, శ్రీనివాసగౌడ్, నాగేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, రవికుమార్, తిరుమల్‌రెడ్డి, గోపాలకృష్ణ, ముకుందరావు, రవి (ఆంధ్రజ్యోతి), పెద్దఇస్మాయిల్, వెంకటేశ్వర్ రెడ్డి, రవి(సాక్షి), జహీర్, నర్సింహులు, గోపాల్ తదితరులు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని రాష్ట్ర నాయకులు అభినందించారు.

న్యూస్ బాక్స్

ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజావాణి రద్దు

● కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల న్యూటౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు - 2025 దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ప్రతీ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేశామని కలెక్టర్ బీఎం సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యథావిధిగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని పేర్కొన్నారు.

చాగదోణలో అభిషేక పూజలు

గట్టు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చాగదోణ గ్రామంలో వెలసిన చింతలముని నల్లారెడ్డి స్వామి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ఆలయ ధర్మకర్త సుమా అభిలాష్ దంపతులు అభిషేక పూజలు చేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఇరుముడితో శ్రీశైలానికి బయలుదేరిన శివ స్వాములు



అడివేశ్వర స్వామి ఆలయం నుంచి బయలుదేరుతున్న శివస్వాములు

రాజోలి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాజోలిలో శివమాల ధరించిన శివ స్వాములు ఇరుముడితో శ్రీశైల క్షేత్రానికి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆదివారం భ్రమరాంబిక అడివేశ్వర స్వామి ఆలయంలో ఇరుముడి కట్టుకొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పాదయాత్రగా ప్రధాన వీధుల గుండా బయలుదేరారు. కార్యక్రమంలో అర్చకులు అవడి స్వామి, శివస్వాములు వెంకటరమణ, తిమ్మప్ప, విశ్వనాథం, మధు, మద్దిలేటి పాల్గొన్నారు.

పందుల బెడదను తీర్చండి మహాప్రభో..



ఐడీఎస్ఎంటీ కాలనీలో పందులు

గద్వాల న్యూటౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఐడీఎస్ఎంటీ కాలనీలో పందుల బెడద తీవ్రంగా ఉన్నదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో పది రోజుల క్రితం కొందరు పందులను కాలనీలో వదిలివెళ్లారని, అవి కాలనీలో విపరీతంగా సంచరిస్తున్నాయన్నారు. ఇళ్ల ముందు సంచరిస్తుండటంతో కాలనీలో దుర్వాసన తీవ్రమైందని, చిన్నారులు రోగాలు బారిన పడుతున్నారని అన్నారు. వెంటనే మునిసిపల్ అధికారులు పందులను ఇక్కడి నుంచి తరలించేలా చూడాలని, వాటిని ఇక్కడ వదిలేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

బెల్ట్ షాపుపై దాడి నాలుగు లీటర్ల మద్యం పట్టివేత

గద్వాల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): గద్వాల మండల పరిధిలోని అనంతాపురం స్టేజీలోని ఓ బెల్ట్ షాపును రూరల్ పోలీసులు ఆదివారం తనిఖీ చేయగా నిల్వ ఉంచిన నాలుగు లీటర్ల మద్యం పట్టుకున్నారు. ఎన్నికల కోడ్ అమలు ఉండగా, అక్రమంగా మద్యం విక్రయించడం నేరమని నిర్వాహకుడు రాజనర్సింహులుపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

మునుగాలలో..

ఇటిక్యాల నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మునుగాల గ్రామంలో అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న ఇంటిపై ఆదివారం సాయంత్రం పోలీసులు దాడులు చేశారు. ఎస్సై రవి కథనం ప్రకారం.. మునుగాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని తెలియడంతో ఎస్సై రవి ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. రూ.5,610 విలువ గల 5.1 లీటర్ల మద్యం లభించింది. దీంతో మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

ఉచిత వైద్య సేవలు అభినందనీయం

గద్వాలటౌన్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): సామాజిక సేవాభావంతో ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న విద్యాసమితి కార్యక్రమం అభినందనీయమని గద్వాల ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల ఏవో శ్రీధర్ రెడ్డి అన్నారు. ప్రతీవారం ఏడాదిగా పలువురు నిష్ణాతులైన వైద్యుల ద్వారా ఉచితంగా సేవలందిస్తున్న విద్యాసమితి ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. స్థానిక వేదనగర్‌లోని దయానంద విద్యాసమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్యసేవలు ప్రారంభించి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఆదివారం విద్యాసమితి ఆధ్వర్యంలో వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాల ద్వారా ఉచితంగా వైద్యసేవలు అందించిన డాక్టర్లు భరత్, అనురూప, డాక్టర్ బి.శ్యామ్, డాక్టర్ పృథ్వీరాజ్, డాక్టర్ ఫరీదా(కర్నూలు), డాక్టర్ కృష్ణవేణిని విద్యా సమితి తరఫున ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

మొదటి రోజు మందకొడిగా నామినేషన్లు



మల్దకల్‌లో నామినేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు

మల్దకల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో మొదటిరోజు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మందకొడిగా కొనసాగింది. మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలో 25 సర్పంచ్ స్థానాలకు 242 వార్డు సభ్యుల స్థానాల ఎన్నికకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా అధికారులు ఆదివారం నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. కాగా మొదటిరోజు మొత్తం 25 సర్పంచ్ స్థానాలకు 22 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 242 వార్డు సభ్యులకు గాను కేవలం ఐదుమంది మాత్రమే నామినేషన్లు వేశారు. సర్పంచ్ స్థానానికి శేషంపల్లె నుంచి ఐదుగురు అభ్యర్థులు నామినేషన్ వేయగా తాటికుంట గ్రామం నుంచి ముగ్గురు నామినేషన్ వేశారు. వార్డు సభ్యులకు తాటికుంట గ్రామం నుంచి నలుగురు మద్దెలబండ గ్రామం నుంచి ఒక్కరు మాత్రమే నామినేషన్ వేశారు. ఎల్కూరు, పెద్దొడ్డి, చర్లగార్లపాడు, పెద్దతండా, దాసరిపల్లె, పెద్దపల్లె, పావనంపల్లె, సద్దలోనిపల్లె, మండంపేట, ఉలిగేపల్లె గ్రామాల నుంచి అటు సర్పంచ్‌కు గానీ ఇటు వార్డు సభ్యులకు గానీ ఒక్క నామినేషన్ కూడా అందలేదని అధికారులు తెలిపారు.

నామినేషన్ కేంద్రాల పరిశీలన

మండలంలో మొదటిరోజు ప్రారంభమైన నామినేషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ పరిశీలించారు. అవకతవకలకు ఆస్కారం లేకుండా నిబంధనల ప్రకారం నామినేషన్లు స్వీకరించాలని ఎన్నికల అధికారులకు సూచించారు. ఆయనతో పాటు ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సూర్యప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.

సర్పంచ్ అభ్యర్థులకు 189, వార్డుల సభ్యులకు 506

గట్టు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలో మొదటి దశలో జరిగే సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం పూర్తయ్యింది. మండలంలో మొత్తం 27 గ్రామ పంచాయతీలకు సంబందించి మొత్తం 189 మంది సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వార్డుల స్థానానికి 506 మంది నామినేషన్లు సమర్పించారని అధికారులు వెల్లడించారు. ఆలూరు గ్రామ పంచాయతీకి సంబందించి 12 మంది సర్పంచ్ స్థానానికి నామినేషన్లు సమర్పించగా, బస్వాపురం గ్రామ పంచాయతీకి మూడు, తుమ్మలచెర్వులో ఆరుగురు, వాయిలకుంటతండాలో 13, ఆరగిద్దలో రెండు, గొర్లఖాన్‌దొడ్డిలో ఎనిమిది, తప్పెట్లమొర్సులో ఏడు, బోయలగుడ్డంలో ఆరు, ఇందువాసిలో తొమ్మిది, లింగాపురంలో రెండు, అంతంపల్లిలో నాలుగు, చాగదోణలో ఎనిమిది, చిన్నోనిపల్లిలో తొమ్మిది, మల్లంపల్లిలో ఆరు, గంగిమాన్‌దొడ్డిలో తొమ్మిది, గట్టులో తొమ్మిది, సల్కాపురంలో ఆరు, యల్లందొడ్డిలో ఆరు, బల్గెరలో 10, చమన్‌ఖాన్‌దొడ్డిలో నాలుగు, మాచర్లలో 13, మిట్టదొడ్డిలో 13, మచ్చోనిపల్లిలో రెండు, తుమ్మలపల్లిలో రెండు, పెంచికలపాడులో 13, రాయపురంలో ఐదు, తారాపురంలో రెండు చొప్పున సర్పంచ్ స్థానానికి నామినేషన్లు దాఖలు చేశారు.

తొలిరోజే తొమ్మిది దాఖలు

- రాజోలి మండలంలో తొమ్మిది సర్పంచు, 17 వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలు



రాజోలి గ్రామ పంచాయతీలో సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసి వస్తున్న మాజీ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ

రాజోలి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ వార్డు మెంబర్ల రెండో విడత నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాజోలి మండలంలోని 11 గ్రామ పంచాయతీలో అధికారులు నామినేషన్ల స్వీకరణ చేపట్టారు. అయితే మేజర్ గ్రామ పంచాయతీ అయినా రాజోలిలో ఇద్దరు సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని 11 గ్రామ పంచాయతీలో ఆదివారం 9 మంది సర్పంచు స్థానాలకు నామినేషన్లు వేశారు. మండలంలో 110 వార్డు మెంబర్లకు గాను 17 మంది నామినేషన్ వేసినట్లు ఎంపీడీవో జయరాం తెలిపారు.

11 క్లస్టర్లలో స్వీకరణ షురూ



కుట్కనూర్‌లో నామినేషన్ స్వీకరిస్తున్న అధికారులు

అయిజ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ సర్పంచు ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమయ్యింది. 2వ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా అయిజ మండలంలోని 28 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం ప్రారంభం అయ్యింది.

ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ ప్రక్రియ సాగుతుంది. 28 గ్రామ పంచాయతీలకు సంబంధించి 11 క్లస్టర్లు (పోలింగ్ కేంద్రా)లు ఏర్పాటు చేశా రు. ఈ కేంద్రాల్లోనే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నారు. డిసెంబరు 2వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. ఆదివారం మొదటి రోజు సర్పంచు అభ్యర్థులకు 41, వార్డు సభ్యులకు 59 నామినేషన్‌లు దాఖలు అయ్యాయని తెలిపారు.

ఆరు నామినేషన్ల దాఖలు

వడ్డేపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రెండో విడత సర్పంచు ఎన్నికలకు మొదటి రోజు ఆదివారం శాంతినగర్‌లోని పంచాయతీ కార్యాలయంలో వెంకట్రామనగర్ గ్రామ పంచాయతీకి రామన్‌గౌడ్, శ్రీనివాసులుగౌడ్, రామాపురానికి ఇందిరమ్మ, తనగలకు వెంకటేశ్, జిల్లేడుదిన్నె గ్రామ పంచాయతీకి జయలక్ష్మి, కొంకలకు జ్యోతి నామినేషన్లు దాఖలు చేశారు. సీఐ టాటాబాబు, ఎంపీడీవో రామకృష్ణ పర్యవేక్షణ చేశారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి



వేణిసోమ్‌పూర్‌లో హెల్ప్ డెస్క్‌లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ భాస్కర్

అయిజ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అయిజ ఎంపీడీఓ భాస్కర్ సూచించారు. ఆదివారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయ్యింది. 28 గ్రామ పంచాయతీలకు కలిపి సౌకర్యాల మేరకు 11 నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉప్పల, మేడికొండ, తూముకుంట గ్రామాల్లో పర్యవేక్షించి, పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల సమీపంలోనే హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. వాటిని సైతం పరిశీలించటం జరిగింది. ఈసందర్భంగా నామినేషన్ స్వీకరణ అధికారులకు సూచనలు, సలహాలు ఇవ్వటం జరిగింది. పారదర్శకంగా విధుల నిర్వహణ జరగాలని తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మహేశ్ పాల్గొన్నారు.